TELTEL/12233

# మన ప్రజా ప్రతినిధి

దినపత్రిక

ఎడిటర్ : జి.శ్రీనివాస్ సంపుటి : 2 సంచిక : 36 శుక్రవారం, నవంబర్ 29 2024 , పేజీలు - 4 వెల : 2/-

https://epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM : TELANGANA / ANDHRAPRADESH

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో మన ప్రజా ప్రతినిధి దినపత్రికకు, టీ.వి ఛానల్ కు జిల్లాల వారీగా, స్టాఫ్ రిపోర్టర్ మరియు మండలాలకు రిపోర్టర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను అనుభవం ఆసక్తి ఉన్నవారు

సంప్రదించండి

7382966665
7382566600

## సంగారెడ్డి జిల్లాలో భారీ అగ్ని ప్రమాదం

### - బయటకు పరుగులు తీసిన కార్మికులు



వివరాలు 2లో



## భారీ విస్తరణపై 'బన్యన్ నేషన్' రూ.200 కోట్ల వ్యయం: ఐటీ మంత్రి

హైదరాబాద్, నవంబర్ 28: ప్లాస్టిక్ వ్యర్థాల రీసైక్లింగ్ పరిశ్రమతో సర్క్యులర్ ఎకానమీ (వృత్తాకార ఆర్థిక వ్యవస్థ)కి తోడ్పడుతున్న అంకుర సంస్థ 'బన్యన్ నేషన్' రూ. 200 కోట్ల పెట్టుబడితో భారీ విస్తరణ చేపట్టేందుకు ముందుకొచ్చిందని ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. గురువారం నాడు సంస్థ ప్రతినిధులు సచివాలయంలో తనను కలిసిన అనంతరం ఆయన వివరాలు తెలిపారు. ప్రస్తుతం పటాన్ చెరు మండలంలోని పాశమైలారం పారిశ్రామిక వాడలో 15 వేల

వివరాలు 2లో

## తెలంగాణపై తుపాన్ ఎఫెక్ట్

● రాష్ట్రంలో 3 రోజులు భారీ వర్షాలు..! ● పలు జిల్లాలకు ఐఎండీ ఎల్లో హెచ్చరికలు



హైదరాబాద్, నవంబర్ 28: లంగాణకు ఐఎండీ కీలక అలర్ట్ ఇచ్చింది. నేటినుంచి పలు జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉంది. నవంబర్ 30 నుంచి డిసెంబర్ 2వ తేదీ వరకు ఉరుములు, మెరుపులతో కూడిన వానలు పడుతాయని అంచనా వేసింది. పలు జిల్లాలకు ఎ ల్లో హెచ్చరికలు జారీ అయ్యాయి.

వివరాలు 2లో

## దివ్యాంగుల త్వరలోనే రూ.6,000 పింఛన్

● దివ్యాంగుల బ్యాక్‌లాగ్ ఉద్యోగాలనూ భార్తీచేస్తాం

● మహిళా, శిశు, దివ్యాంగుల సం క్షేమ శాఖల మంత్రి సీతక్క



వివరాలు 2లో

## నేడు దీక్షా దివస్..

- తెలంగాణ భవన్‌లో సాంస్కృతిక కార్యక్రమాలు
- అత్యంత ఘనంగా నిర్వహించేలా ఏర్పాట్లు



వివరాలు 2లో


## మరో 3 లక్షల మందికి త్వరలో రుణమాఫీ



వివరాలు 2లో

## ఫుడ్ పాయిజన్‌పై స్పందించిన సీఎం

● తరచూ స్కూళ్లు, హాస్టళ్లను తనిఖీ చేయాలి ● పిల్లల ఆహారంపై నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు : సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్, నవంబర్ 28: విద్యార్థులకు పరిశుభ్ర వాతావరణంలో పౌష్టికాహారం అంచించాలని సీఎం రేవంత్‌రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. తరచూ స్కూళ్లు, గురుకులాలను తనిఖీ చేయాలన్నారు. వసతి గృహాల్లో ఆహార కల్తీకి బాధ్యులైనవారి వేటు వేయాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలలు, వసతిగృహాలు, గురుకుల స్కూళ్లలో ఉన్న విద్యార్థులను కన్న బిడ్డల్లా చూడాలని, వారికి పరిశుభ్రమైన వాతావరణంలో పౌష్టికాహారం అందించడంలో ఎటువంటి అలక్ష్యానికి తావు ఇవ్వవద్దని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా కలెక్టర్లకు సూచించారు. విద్యార్థులకు అందించే ఆహారానికి సంబంధించి చోటుచేసుకుంటున్న ఘటనలపై ముఖ్యమంత్రి పలుమార్లు

వివరాలు 2లో

## ప్రియాంక గాంధీ ఎంపీగా ప్రమాణ స్వీకారం...



హైదరాబాద్, నవంబర్ 28: కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీ ఎంపీగా గురువారం ప్రమాణ స్వీకారం చేశా రు. తల్లి సోనియా గాంధీ,సోదరుడు రాహుల్ గాంధీతో కలిసి ఆమె పార్లమెంట్‌కు హాజర య్యారు. శీతాకాల సమావేశాల్లో భాగంగా లోక్ సభ ప్రారంభం కాగానే స్పీకర్ ఓం బిర్లా ఆమెతో ప్రమాణం చేయించారు. తన చేతిలో ఉన్న రాజ్యాంగ పుస్తకం చూపిస్తూ ప్రియాంక ప్రమాణ స్వీకారం చేశారు. ప్రియాంక కు పలువురు అభినందన లు తెలిపారు. కేరళ సాంప్ర దాయాన్ని ప్రతిబింబించేలా ఆమె సభకు హాజరయ్యా రు. ఎంపీ హోదాలో ప్రియాంక గాంధీ తొలిసారి లోక్ సభలోకి ప్రవేశి ంచారు. ప్రత్యక్ష ఎన్నికల్లో అరంగే ట్రం చేసిన ఆమె మొదటి సారే భారీ విజయా న్ని అందుకున్నారు. ఇటీవల కేరళలోని వయ నాడ్ లోక్ సభ స్థానానికి ఉప ఎన్నిక జరగగా 4 లక్షలకు పైగా ఓట్ల మెజార్టీతో ఆమె భారీ విజయం సాధించారు. ప్రియాంక ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ఆమె పిల్లలు రైహాన్ వాద్రా, మిరయా వాద్రా హాజరై తల్లికి శుభాకాంక్షలు తెలిపారు.

## జార్ఖండ్ రాష్ట్రంలో కొలువుదీరిన కొత్త ప్రభుత్వం

### 14వ ముఖ్యమంత్రిగా హేమంత్ సోరేన్ ప్రమాణ స్వీకారం



రాంచి,నవంబర్ 28 : జార్ఖండ్ రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. ఆ రాష్ట్ర 14వ ముఖ్యమంత్రిగా జేఎంఎం చీఫ్ హేమంత్ సోరేన్ గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. ఆయన చేత గవర్నర్ సంతోష్ కుమార్ గంగ్వార్ ప్రమాణం చేయించారు. ముఖ్యమంత్రిగా హేమంత్ ప్రమాణ స్వీకారం చేయడం ఇది నాలుగోసారి. రాంచీ లో జరిగిన ఈ కార్యక్రమానికి హేమంత్ సోరెన్ భార్య, పిల్లలు, తల్లిదండ్రులు షిబు సోరెన్, రూపి సోరెన్, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే,

వివరాలు 2లో

## రైతు భరోసాకు ఎగనామం

- రుణమాఫీ పేరుతో పంగనామాలు
- పంటల కొనుగోళ్లకు శఠగోపం
- ధాన్యానికి క్వింటాలుకు రూ.500 బోనస్ ఎగవేత
- దిలావర్‌పూర్‌లో దమనకాండ సృష్టించన ప్రభుత్వం
- రామన్నపేటను రావణకాష్టం చేసింది
- లగచర్ల రైతులను జైలుపాలు చేసింది
- రైతులకు కాంగ్రెస్ ఏమీ చేసిందని రైతు పండుగ?
- అల్లుడి కళ్ళలో ఆనందం చూసినందుకా?
- కాంగ్రెస్ రైతు పండుగపై కేటీఆర్ ఆగ్రహం



హైదరాబాద్, నవంబర్ 28: రైతులకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఏమీ చెయ్యలేదని బీఆర్ఎస్ లబోదిబో మంటుంటే.. కాంగ్రెస్ మాత్రం రైతు పండుగను 3 రోజులు చేసేందుకు భారీ ప్లాన్ వేసింది. లక్షల మంది రైతుల్ని మహబూబ్‌నగర్ జిల్లాకి తరలించబోతోంది. ఇదే బీఆర్ఎస్‌కి నచ్చట్లేదు. రైతులకు కాంగ్రెస్ సర్కార్ ఏమీ చెయ్యకపోగా, రైతు పండుగ చెయ్యడమేంటని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నిస్తున్నారు. ఇలాంటి అంశాలపై తరచూ ట్వీట్లు పెట్టే కేటీఆర్.. తాజాగా మరోసారి అదే చేశారు. ఓ భారీ ట్వీట్ పెట్టారు.. అందు లో.. "సిగ్గు లేదా జీడిగింజా అంటే - నల్లగున్నా

వివరాలు 2లో

## ఫుడ్ పాయిజన్‌పై స్పందించిన సీఎం

(మొదటి పేజీ తరువాయి)

సమీక్షించారు. కలెక్టర్లు తరచూ పాఠశాలల, వసతి గృహాలు, గురుకుల పాఠశాలలను తనిఖీ చేయాలని.. అనంతరం అందుకు సంబంధించిన నివేదికలను సమర్పించాలని సీఎం ఆదేశించారు. పలుమార్లు ఆదేశాలు ఇచ్చినా పొరపాట్లు చోటుచేసుకుంటుండంపై సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు ఆహారం అందించే విషయంలో ఉదాసీనంగా వ్యవహరించే అధికారులు, సిబ్బందిపై చర్యలు తప్పవని సీఎం హెచ్చరించారు. విద్యార్థులకు ఆహారం అందించే విషయంలో ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు రుజువైతే వారిని ఉద్యోగాల నుంచి తొలగించేందుకు వెనుకాడమని సీఎం స్పష్టం చేశారు. విద్యార్థులకు మంచి విద్య అందించాలనే ఉద్దేశంతో వేల సంఖ్యలో ఉపాధ్యాయుల నియామకాలు చేపట్టడంతో పాటు వారికి పౌష్టికాహారం అందించేందుకు డైట్ చార్జీలు పెంచిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. విద్యార్థుల విషయంలో తాము సానుకూల నిర్ణయాలు తీసుకుంటున్నప్పటికీ కొందరు ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, అటువంటి శక్తుల విషయంలో కఠినంగా వ్యవహరిస్తామని, బాధ్యులైన వారిని చట్టప్రకారం శిక్షిస్తామని ముఖ్యమంత్రి హెచ్చరించారు. వసతిగృహాల్లో ఆహారం విషయంలో కొందరు ఉద్దేశపూర్వకంగా పుకార్లు సృష్టించడంతో పాటు లేని వార్తలను ప్రచారం చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల్లో భయాందోళనలు సృష్టిస్తున్నారని.. వారిపైనా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## రైతు భరోసాకు ఎగనామం

(మొదటి పేజీ తరువాయి)

నాకేం సిగ్గు అన్నదంట! రైతు భరోసాకు ఎగనామం పెట్టి, రుణమాఫీ పేరుతో పంగనామాలు పెట్టి, పంటల కొనుగోళ్లకు శఠగోపం పెట్టి, ధాన్యానికి క్వింటాలుకు రూ.500 బోనస్ ఎగ్గొట్టి, దిలావర్‌పూర్‌లో దమనకాండ సృష్టించి, రామన్నపేటను రావణకాష్టం చేసి, లగచర్ల రైతులను జైలుపాలు చేసి, అల్లుడి కళ్ళలో ఆనందం చూసినందుకా?” అని కేటీఆర్ ప్రశ్నించారు. “రైతు పండుగలా ? పండుగలు మీకు, పస్తులు రైతులకు, చెప్పింది బారానా, చేసింది చారానా, కల్లాల్లో ధాన్యం పోసి, కళ్లల్లో వత్తులు వేసుకొని, కొనుగోళ్ల కోసం ఎదురుచూస్తున్న రైతులు. నిబంధనల పేరుతో కొర్రీలు పెట్టి కొనుగోళ్లు చేపట్టకపోవడంతో, అడ్డికి పావుశేరు లెక్కన దళారులకు అమ్ముకుంటున్నారు” అని కేటీఆర్ ఫైర్ అయ్యారు.

## వివరాలు నమోదు చేయించుకున్న సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, నవంబర్ 28:** రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తన కుటుంబ వివరాలను కుల సర్వేలో నమోదు చేయించుకున్నారు.తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సర్వేలో భాగంగా గురువారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరా లు నమోదు చేయించుకున్నారు.హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్, జీహెచ్ఎంసీ కమీషనర్ ఇలంబర్తి , ఇతర అధికారులు, ఎన్యుమరేటర్లు, సిబ్బందితో కూడిన సర్వే బృందం జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి కుటుంబ వివరాలను నమోదు చేసుకున్నారు.సర్వే పురోగతి వివరాలను, సర్వేలో పాల్గొన్న ప్రజల స్పందన గురించి అధికారులను సీఎం అడిగి తెలుసు కున్నారు. వీలైనంత త్వరగా కుల సర్వే పూర్తి చేసేలా కార్యా చరణ ఉండాలని సూచించారు.ప్రభుత్వ ఉద్యోగులు తప్పని సరిగా సర్వేలో వివరాలు నమోదు చేసుకునేలా చర్యలు చేపట్టా లని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ పరిధిలో వీవీఐపీలు, ఐఏఎస్, ఐపీఎస్, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధుల కోసం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలన్నారు.

## జార్ఖండ్ రాష్ట్రంలో కొలువుదీరిన కొత్త ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి)

లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, పశ్చిమ బెంగాల్ సీఎం మమత బెనర్జీ, తమిళనాడు డిప్యూటీ సీఎం ఉదయనిధి స్టాలిన్, కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్, సమాజ్‌వాదీ పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్, ఆర్జేడీ నేత తేజశ్వి యాదవ్, పంజాబ్ సీఎం భగవంత్ మాన్, ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్, ఆయన భార్య సునితా కేజ్రీవాల్, ఎంపీ రాఘవ్ చద్దా తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన హేమంత్ సోరెన్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

# సంగారెడ్డి జిల్లాలో భారీ అగ్నిప్రమాదం

- **బయటకు పరుగులు తీసిన కార్మికులు**

**సంగారెడ్డి, నవంబర్ 28:** సంగారెడ్డి జిల్లాలో భారీ అగ్నిప్రమాదం జరిగింది. జిల్లాలోని జిన్నారం మండలం కాజీపల్లి పారిశ్రామికవాడలోని అరోరా లైఫ్‌సైన్స్ పరిశ్రమలో గురువారం ఉదయం మంటలు చెలరేగాయి. ఎంబీ-2 బ్లాక్‌లోని రియాక్టర్లలో సాల్వెంట్ మిక్సింగ్ జరుగుతుండగా మంటలు ఎగసిపడ్డాయి. దీంతో కార్మికులు భయంతో బయటకు పరుగులు పెట్టారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అందుపులోకి తీసుకొచ్చారు. రియాక్టర్ పేలుడుతో ఇండస్ట్రియల్ పార్కు ఒక్కసారిగా ఉలిక్కిపడింది. హైదరాబాద్ జీడిమెట్ల ఎస్ఎస్‌వీ ఫ్యాబ్ ఇండస్ట్రీస్ పాలిథిన్ సంచుల తయారీ కంపెనీలో మంగళవారం భారీ ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. పరిశ్రమలో చెలరేగిన మంటలను అగ్నిమాపక సిబ్బంది తీవ్రంగా శ్రమించి అర్ధరాత్రి వరకు అదుపులోకి తీసుకువచ్చారు. కంపెనీలో మంగళవారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో మంటలు చెలరేగాయి. భవనంలోని మూడో అంతస్తులో మంటలు చేరగా.. క్రమంగా ఒకటో అంతస్తు వరకు మంటలు అంటుకున్నాయి. ఆ తర్వాత భవనం మొత్తం మంటలు చెలరేగాయి. మంటల సమయంలో ఫ్యాక్టరీలోని కెమికల్ డ్రమ్ములు పెద్ద ఎత్తున నిల్వ ఉన్నట్లు సమాచారం. ఈ సమయంలో ఆ డమ్ములన్నీ పేలడంతో మంటలు మరింత చెలరేగాయి. ఫలితంగా మంటలను ఆర్పివేయడం అగ్నిమాపక సిబ్బందికి ఇబ్బందికరంగా మారింది. భారీగా చెలరేగిన మంటలతో ఆ ప్రాంతమంతా భారీగా పొగ కమ్మేసింది. ప్రమాదం గురించి సమాచారం అందుకున్న అగ్నిమాపక అధికారులు సంఘటనా స్థలానికి నగరంలోని పలుచోట్ల నుంచి ఏడు ఫైరింజన్లను తరలించారు. అలాగే, వాటర్ బోర్డుతో పాటు ప్రైవేటు ట్యాంకర్లతో నీటిని తరలించారు. ఒక దశలో మంటలు వంద మీటర్ల ఎత్తు వరకు ఎగిసిపడ్డాయి. దాంతో పాటు 200 మీటర్ల వరకు వేడిసెగలు వచ్చాయి. రసాయన డ్రమ్ముల పేలుడుతో మంటలు భారీగా ఎగిసిపడగా.. మంటలను అదుపులోకి తేవడం అగ్నిమాపక సిబ్బందికి ఇబ్బందికరంగా



మారింది. మంటల ధాటికి భవనం గోడలు బీటలు వారి కూలిపోయింది. ప్రమాదంలో దాదాపు రూ.100కోట్లకుపైగా నష్టం జరిగినట్లు ప్రాథమిక అంచనా. ప్రమాదం జరిగిన సమయంలో కంపెనీలు వంద మందికిపైగా కార్మికులు ఉన్నట్లు సమాచారం. ప్రమాదం నేపథ్యంలో కార్మికులంతా బయటకు వెళ్లిపోవడంతో పెను ప్రమాదం తప్పినట్లయ్యింది.

# నేడు దీక్షా దివస్..

- **తెలంగాణ భవన్‌లో సాంస్కృతిక కార్యక్రమాలు**
- **అత్యంత ఘనంగా నిర్వహించేలా ఏర్పాట్లు**

**/హైదరాబాద్, నవంబర్ 28:** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన ప్రాణాలను త్యాగం చేసేందుకు సిద్దపడ్డ గొప్ప నాయకుడు కేసీఆర్ అని మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శుక్రవారం దీక్షా దివస్ సందర్భంగా తెలంగాణ భవన్‌లో నిర్వహించే కార్యక్రమం ఏర్పాట్లను పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, తలసాని శ్రీనివాస్ యాదవ్, శాసనమండలిలో ప్రతిపక్ష నాయకుడు మధుసూదనాచారి, దీక్ష దివస్ హైదరాబాద్ జిల్లా ఇంచార్జి ఇంచార్జి పొన్నాల లక్ష్మయ్య, సికింద్రాబాద్, అంబర్ పేట, ముషీరాబాద్ ఎమ్మెల్యేలు పద్మారావు గౌడ్, కాలేరు వెంకటేష్,



ముఠా గోపాల్, మాజీమంత్రులు శ్రీనివాస్ గౌడ్, మహమూద్ అలీ, నాంపల్లి, ఖైరతాబాద్ నియోజకవర్గాల ఇంచార్జిలు ఆనంద్ గౌడ్, మన్నె గోవర్ధన్ రెడ్డి తదితరులతో కలిసి పరిశీలించి పలు సూచనలు చేశారు. అంతకుముందు మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహారదీక్ష తెలంగాణా ఉద్యమాన్ని కీలకమలుపు తిప్పిందని చెప్పారు. తెలంగాణ ప్రాంతంలోని అన్ని పార్టీలు, అన్ని వర్గాల ప్రజలు తెలంగాణ రాష్ట్రం రావాలి.. తెలంగాణ రాష్ట్రం కావాలని నినదించడం జరిగిందని గుర్తు చేశారు. అటువంటి దీక్షా దివస్‌ను అత్యంత ఘనంగా నిర్వహించేలా ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. శుక్రవారం సాయంత్రం నగరంలోని అన్ని నియోజకవర్గాల నుండి బైక్‌లపై ర్యాలీగా బసవ తారకం హాస్పిటల్ సర్కిల్ వరకు చేరుకుంటారని, అక్కడి నుండి పాదయాత్రగా తెలంగాణ భవన్‌కు చేరుకోనున్నట్లు చెప్పారు. తెలంగాణ భవన్‌లో సాంస్కృతిక కార్యక్రమాలు, కేసీఆర్ ఉద్యమ నేపథ్యాన్ని వివరించేలా ప్రత్యేకంగా రూపొందించిన డాక్యుమెంటరీని ప్రదర్శించడం జరుగుతుందని, అనంతరం సభ నిర్వహణ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు హాజరవుతారని చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు


# తెలంగాణపై తుపాన్ ఎఫెక్ట్

(మొదటి పేజీ తరువాయి)

నైరుతి బంగాళాఖాతంలోని తీవ్రవాయుగుండం నెమ్మదిగా కదులుతుంది. గడిచిన 6 గంటల్లో గంటకు 2 కిమీ వేగంతో కదులుతుందని ఐఎండీ తెలిపింది. చెన్నైకి 480 కి.మీ. దూరంలో కేంద్రీకృతమై ఉందని పేర్కొంది.రాగల 12 గంటల్లో శ్రీలంక తీరాన్ని దాటి ఉత్తర-వాయువ్య దిశగా పయనమవుతుందని అంచనా వేసింది.ఉదయంలోపు తుపానుగా మారే అవకాశం ఉందని ఐఎండీ వివరించింది. శనివారం (నవంబర్ 30వ తేదీ) ఉదయం ఉత్తర తమిళనాడు-పుదుచ్చేరి తీరాల సమీపంలో కారైకాల్ మరియు మహాబలిపురం మధ్య తీవ్ర వాయుగుండంగా తీరం దాటే అవకాశం ఉందని తాజా బులెటిన్ లో పేర్కొంది. ఈ ప్రభావంతో 3 రోజులు ఏపీలోని దక్షిణకోస్తాలో అక్కడక్కడ భారీ వర్షాలు,రాయలసీమలో శుక్ర,శనివారాల్లోఅక్కడక్కడ భారీవర్షాలు కురిసే అవకాశం ఉంది. మిగిలినచోట్ల విస్తారంగా తేలికపాటి-మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉంది.శనివారం దక్షిణకోస్తా,రాయలసీమలో కొన్నిచోట్ల భారీ-అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది.మరోవైపు తెలంగాణకు ఐఎండీ కీలక అలర్ట్ ఇచ్చింది. తుఫాన్ ప్రభావంతో రేపట్నుంచి వర్షాలు కురిసే అవకాశం ఉంది. నేడు పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఇక నవంబర్ 30వ తేదీన కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, నాగర్ కర్నూల్, వనపర్తి, గద్వాల జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ అయ్యాయి. డిసెంబర్ 1న తెలంగాణలోని భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, నాగర్ కర్నూల్, వనపర్తి, గద్వాల జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ అయ్యాయి.డిసెంబర్ 2వ తేదీన తెలంగాణలోని భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, వరంగల్, హన్మకొండ, జగనాం, సిద్ధిపేట జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ అయ్యాయి. మళ్లీ డిసెంబర్ 3,4 తేదీల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఎలాంటి హెచ్చరికలు లేవని ఐఎండీ వివరించింది.

# మరో 3 లక్షల మందికి త్వరలో రుణమాఫీ

- **ఈనెల 30న ఖాతాల్లోకి డబ్బులు**
- **వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల వెల్లడి**



**హైదరాబాద్, నవంబర్ 28:** రుణమాఫీ కాని వారిని డబ్బులు జమ చేయటంపై రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కీలక ప్రకటన చేశారు. బుధవారం షాద్ నగర్ లో మాట్లాడిన ఆయన పలు కారణాలతో రుణమాఫీ జరగని 3 లక్షల మందికి పైగా రైతుల ఖాతాల్లో డబ్బులు వేస్తామని పేర్కొన్నారు. నవంబర్ 30వ తేదీన మహబూబ్ నగర్ లో జరగనున్న రైతుపండగ సందర్భంగా డబ్బులు జమ చేస్తామని ప్రకటన చేశారు.రుణమాఫీకి రూ.18 వేల కోట్లు ఖర్చు చేశామని.. మిగతా రైతులకు కూడా అందజేస్తామని తెలిపారు. కుటుంబ నిర్ధారణ ప్రక్రియకు సమయం తీసుకోవటంతో పలువురు రైతులకు మాఫీ కాలేదని చెప్పారు. వ్యవసాయ శాఖాధికారులు గత 3 నెలలుగా రైతుల వివరాలు సేకరించారని... తప్పులను సరిచేశారని వివరించారు. వీరందరికీ ఈనెల 30వ తేదీన డబ్బులు చేస్తామని స్పష్టం చేశారు. కాగా తెలంగాణలోని కాంగ్రెస్ రూ.2 లక్షల వరకు రైతు రుణమాఫీ స్కీమ్ ను పట్టాలెక్కించిన సంగతి తెలిసిందే.

## భారీ విస్తరణపై ‘బన్యన్ నేషన్’ రూ.200 కోట్ల వ్యయం: ఐటీ మంత్రి

(మొదటి పేజీ తరువాయి)

టన్నుల వార్షిక సామర్థ్యంతో ‘బన్యన్ నేషన్’ రీ సైక్లింగ్ పరిశ్రమను నిర్వహిస్తోంది. దీనిని 45 వేల టన్నులకు విస్తరించడానికి ఏర్పాట్లు చేసుకుంటోందని ఆయన చెప్పారు. విస్తరణ పూర్తయితే మరో 500 మందికి కొత్తగా ఉద్యోగాలు లభిస్తాయని ఆయన వెల్లడించారు. రీసైకిల్ చేసిన ప్లాస్టిక్ ను ఈ సంస్థ యూనిలివర్, టాటా మోటార్స్ లాంటి పెద్ద కంపెనీలకు విక్రయిస్తోందని శ్రీధర్ బాబు తెలిపారు. రూ.100 కోట్ల వార్షిక టర్నోవర్ ఉన్న ‘బన్యన్ నేషన్’ లాభాల్లో నడుస్తోందని చెప్పారు. కొత్త ప్లాంట్ల ఏర్పాటు కోసం వారు మరికొంత భూమిని అడుగుతున్నారని, దీనిపై టీజీఐఐసీ నిర్ణయం తీసుకుంటుందని ఆయన పేర్కొన్నారు. ఐటీ సలహాదారు సాయికృష్ణ, టీజీఐఐసీ సిఇఓ వి. మధుసూదన్, బన్యన్ నేషన్ సిఇఓ మణి వాజిపేయ్, సిఓఓ రాజ్ కిరణ్ మదనగోపాల్ లు పాల్గొన్నారు.

# దివ్యాంగుల త్వరలోనే రూ.6,000 పింఛన్

- **దివ్యాంగుల బ్యాక్‌లాగ్ ఉద్యోగాలనూ భార్తీచేస్తాం**
- **మహిళా, శిశు, దివ్యాంగుల సం క్షేమ శాఖల మంత్రి సీతక్క**



**/హైదరాబాద్, నవంబర్ 28:** మహిళా, శిశు, దివ్యాంగుల సం క్షేమ శాఖల మంత్రి సీతక్క తాజాగా పెన్షన్‌కి సంబంధించి కీలక ప్రకటన చేశారు. దివ్యాంగుల పింఛన్‌ని త్వరలోనే రూ.6,000కి పెంచుతామని అన్నారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరిగిన దివ్యాంగుల రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలను మంత్రి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పింఛన్ పెంపుపై ఆమె మాట్లాడారు. అలాగే దివ్యాంగుల బ్యాక్‌లాగ్ ఉద్యోగాలనూ నింపుతామని అన్నారు. మిగతా వారికీ పెంపు?: పెన్షన్ పెంపు అనేది ఒక్క దివ్యాంగులకు మాత్రమే ఉండదు. పెంచితే.. అన్ని రకాల పింఛను దారులకూ పెంపు ఉంటుంది. ఆ రకంగా చూస్తే వృద్ధులు, బీడీ కార్మికులు ఇలా అందరికీ పెంపు వర్తిస్తుంది. అందువల్ల పెన్షన్ పెంపు అనేది ఇప్పుడు కీలక అంశంగా మారింది. పెంపు ఎప్పుడో మంత్రి క్లారిటీ ఇవ్వలేదు. అతి త్వరలో అన్నారు. అది ఎప్పుడో మాత్రం చెప్పలేదు. డిసెంబర్‌లో పెంపు ఉండే అవకాశాలు లేవు. ఎందు కంటే.. మిగిలిన రైతులకు రుణమాఫీ, రైతు భరోసా పథకాలకు ఇచ్చేందుకే డబ్బు లేదు. అలాం టప్పుడు పెన్షన్ పెంపు డిసెంబర్‌లో ఉండటం కష్టమే. మరి జనవరి నుంచి ఇస్తారా అనేది చూడాలి. డిసెంబర్ 7 నాటికి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం అవుతుంది. అందువల్ల జన వరి నుంచి పెన్షన్ పెంచితే, ఇచ్చిన మాట నిలబెట్టుకున్నట్లు అవుతుంది. పెంచకపోతే మాత్రం పెన్షన్ దారులను మోసం చేసినట్లే అవుతుంది. అందుకే.. పెంపు ఎప్పుడా అని వారు ఎదురుచూస్తున్నారు. ఏపీలో కూటమి పార్టీలు ఎన్నికల్లో మాట ఇచ్చినట్లుగానే పెన్షన్లను పెంచాయి.

## శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం

**-మండలంలో పలు కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**





**ప్రజా ప్రతినిధి/ వలిగొండ** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని సుంకిశాల గ్రామంలో గురువారం రోజు శ్రీ పద్మావతి అలివేలు మంగ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కళ్యాణ మహోత్సవానికి హాజరైన ఎమ్మెల్యేని ఆలయ అర్చకులు, ఆలయ కమిటీ మెంబర్లు ఆహ్వానించారు. కళ్యాణ మహోత్సవాన్ని తిలకించి స్వామివారి ఆశీర్వాదాలు పొంది స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం మండల పరిధిలోని వివిధ కార్యక్రమాలకు హాజరై వలిగొండ మండల పరిధిలోని సంగెం గ్రామంలో గల భీమ లింగేశ్వర స్వామి శివలింగానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రెడ్ల రేపాక గ్రామ పంచాయతీ శివారులో గల సర్వేనెంబర్ 580 మనిగండ్ల గుట్ట ప్రాంతాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టే గురుకుల విద్యాలయాలకు ఒకే చోట చేర్చే విధంగా నిర్మించ తలపెట్టే ఇంటిగ్రేటెడ్ పాఠశాల భవనాలు నిర్మాణం కోసం స్థలాన్ని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి జిల్లా కలెక్టర్ హనుమంతరావు, ఆర్డీవో శేఖర్ రెడ్డి తదితర అధికారులతో స్థల పరిశీలన చేశారు. అనంతరం వలిగొండ పట్టణ కేంద్రంలోని తొర్రూర్ క్రాస్ రోడ్డు వద్ద నూతనంగా స్థాపించిన మత్స్యాద్రి వైద్యశాల మేనేజింగ్ డైరెక్టర్ పసల సుధాకర్, డాక్టర్లు నెలకొల్పిన వైద్యశాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి, మండల తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో జితేందర్ రెడ్డి రెవిన్యూ అధికారులు ఆయా శాఖల అధికారులు వలిగొండ మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు



**మనప్రజాప్రతినిధి//రాజన్నసిరిసిల్ల తేది 20 20 8 నవంబర్** గురువారం రోజున జిల్లా పోలీస్ కార్యాలయం నందు గల మినీ కాన్ఫెరెన్స్ హాలులో సిరిసిల్ల సబ్ డివిజన్ పోలీస్ అధికారులతో నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేసిన జిల్లా ఎస్పీ గారు ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ..ప్రతి కేసులో 'క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్' ద్వారా నేరస్తులకు శిక్ష పడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు. కేసుల విచారణలో జాప్యం చేయకుండా పోలీస్ అధికారులంతా బాధ్యతగా వ్యవహరించాలని, పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా పనిచేయాలని తెలిపారు. ప్రాసిక్యూషన్ లో భాగంగా కోర్టు వారు జారిచేసిన నాన్ బెయిలబుల్ వారెంట్లను నిందితులపై లేదా తప్పించుకుని తిరుగుతున్న నేరస్తులపై అమలుపరచడానికి అధికారులు అందరూ కృషి చేయాలని సూచించారు ప్రతి పోలీస్ పోలీస్ స్టేషన్ల పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులను గుర్తించి వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తూ చర్యలు తీసుకోవాలని, నిషేధిత గంజాయి, పీడీఎస్ బియ్యం అక్రమరవాణా, జూదం లాంటి కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా గంజాయి రవాణా చేసే వ్యక్తులతో పాటు గంజాయిని సేవించే వారిని గుర్తించి కేసులు నమోదు చేసి కఠినచర్యలు తీసుకోవాలని సూచించారు పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి(బ్లాక్ స్పాట్స్), వాటి నివారణకై సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. ట్రాఫిక్ నియమాలను పాటించకుండా మద్యం సేవించి వాహనాలను నడుపుతూ, ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేయాలని సూచించారు.

ఈ సమావేశంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సి.ఐ లు కృష్ణ, మొగిలి, శ్రీనివాస్, మధుకర్, శ్రీలత, ఎస్.ఐ లు ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

## వలిగొండ మండల వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ ఎన్నిక

**- అధ్యక్షులుగా బాలగోని హనుమంతు గౌడ్**



**ప్రజా ప్రతినిధి/ వలిగొండ** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ ని గురువారం రోజు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. గౌరవ అధ్యక్షులుగా మారగోని శ్రీనివాస్ (తెలుగు ప్రభ), అధ్యక్షులుగా బాలగోని హనుమంత్ (కిరణాలు), ఉపాధ్యక్షులుగా రెబ్బ కుమార్ స్వామి (కే టివి), ప్రధాన కార్యదర్శిగా బల్గూరి వెంకటరెడ్డి(తరంగాలు)కార్యదర్శిగా దేశపాక కృష్ణ స్వామి, (ప్రజా గళం) కోశాధికారిగా మార్క భగవంత (ఆదాబ్ హైదరాబాద్), మీడియా ప్రతినిధిగా సంగిశెట్టి క్రిస్టోఫర్ (ప్రజా గొంతుక), సభ్యులుగా బొడిగే సుదర్శన్, సౌటవెంకటేశం (తెలంగాణ ధూంధాం), దంతూరి లక్ష్మయ్య (తెలంగాణ గళం), నీలం నరేందర్ (నిఘా), కూచిమల్ల నగేష్ (నిజం) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికైన జర్నలిస్టులు మాట్లాడుతూ జర్నలిస్టుల సంఘం అభివృద్ధి కోసం కృషి చేస్తామని, తన మన బేధం లేకుండా న్యాయం కోసం ధర్మం కోసం కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు మాట్లాడటం జరిగింది. ఎన్నికైనసభ్యులందరికీ కమిటీ సభ్యులు శుభాకాంక్షలు తెలియజేశారు.


## జ్యోతిరావు పూలే అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలి... మిన్నల రవి.......



**మనప్రజాప్రతినిధి//శ్రీ కాళహస్తి..** శ్రీకాళహస్తి. - మహాత్మ జ్యోతిరావుపూలే వర్ధంతి వేడుకలను శ్రీకాళహస్తి పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో టిడిపి వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి ఆధ్వర్యంలో ఘనంగా గురువారం నిర్వహించారు. జ్యోతిరావుపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమ సమాజ స్థాపనకు, బడుగ, బలహీన వర్గాలకు విద్యను అందిస్తూ అన్నిట్లో సమాన హక్కుల కోసం పోరాడిన పూలే ఆశయ సాధనలో అందరం నడుద్దామన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి మహాత్మా జ్యోతిరావు పూలే చేసిన సేవలు చిరస్మరణీయమని, భారత ప్రథమ సామాజికతత్వవేత్త, ఉద్యమకారుడు, సంఘ సేవకుడు మహాత్మా జ్యోతిరావుపూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఉమేష్ రావు, పేట బాలాజీ రెడ్డి, కోట చంద్రశేఖర్, ముని రాజారెడ్డి, ఎమ్మెస్ రెడ్డి, నెమల్లూరు బుజ్జి, కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## సమన్యాయం కోసం పోరాడిన యోధుడు జ్యోతిరావు పూలే

**కొనియాడిన బీసీ నేత ధనుంజయ నాయుడు**



**నేరేడుచర్ల : (మన ప్రజాప్రతిని దినపత్రిక )**సమన్యాయం కోసం జ్యోతిరావు పూలే నిరంతరం శ్రమించాడని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు కొనియాడారు. సూర్యపేట జిల్లా నేరేడుచర్ల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జరిగిన జ్యోతిరావు పూలే వర్ధంతి సభలో పాల్గొన్న బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు, బీసీ ఎస్ సి,ఎస్ టి మైనారిటీ ఐక్యవేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి రాపోలు నవీన్ కుమార్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలక రాజు శ్రీనుమాట్లాడుతూ.... సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడు సంఘ సేవకుడు అయిన జ్యోతిరావు పూలే 19వ శతాబ్దంలోనే సామాజిక రుగ్మతలపై పోరాడినాడని ముఖ్యంగా బాల్య వివాహాలు సర్వసాధారణంగా జరుగుతున్న ఆ రోజుల్లో బాల్య వివాహాలను వ్యతిరేకించడమే కాకుండా వితంతువుల పునర్వివాహానికి బాటలు వేశాడని, సామాజిక ప్రజాస్వామ్యం సాధించడమే భారతదేశానికి ముఖ్యమనే మహత్తర సందేశాన్ని అందించిన మహానుభావుడు అని గుర్తు చేశారు సామాజిక అసమానతలపై అలుపెరగని పోరాటం చేసిన మహాత్ముడు అని అణగారినవర్గాల అభివృద్ధి కోసం కృషి చేసిన సామాజిక దార్శనికుడు.. స్త్రీ స్వేచ్ఛ సాధకుడు.. సత్యశోధక్ స్థాపకుడు అని ఆయన అన్నారు. సమాజంలో కుల వివక్షత పై అంటరానితనంపై పోరాటం చేసి వెనుకబడిన బడుగు బలహీన వర్గాల హక్కులు మరియు మహిళలకు విద్యాభ్యాసం కల్పించడంలో దేశంలోని ఆదర్శవంతమైన పాత్ర పోషించాడని ఆయన గుర్తు చేశారు సమాజంలో సగభాగమైన మహిళలకు రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా ప్రభుత్వాలు అండగా ఉండడమే ఆయనకిచ్చే ఘన నివాళి అని ఆయన అన్నారు కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు జిలకర రామస్వామి యువజన విభాగం మండల అధ్యక్షుడు యల్లబోయిన సింహాద్రి ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు ఊదర వెంకన్న సామాజిక సేవా కార్యకర్త తక్కెళ్ళ నాగార్జున ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు కొమ్రరాజు వెంకట్, ఏఐవైఎఫ్ నాయకులు పరికే భరత్ బుద్ధా సంతోష్ బొల్లం అశోక్, వినయ్- ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటరమణ మరియు సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## ధాన్యం గోల్ మాల్ కథనాలకు స్పందించిన ఆర్.డి.ఓ.!

**పలు ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన రాజేందర్ గౌడ్!**
**అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలే!**



**వేంసూరు మన ప్రజాప్రతినిధి న్యూస్ నవంబర్ 28.** వేంసూరు, నవంబర్, 28, మన ప్రజాప్రతినిధి న్యూస్:-ధాన్యం వ్యాపారులు కొందరు ఇటీవల రైతుల నుండి ధాన్యం తక్కువ ధరకు కొనుగోలు చేసి అదనపు ధరకు ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అమ్ముతూ లారీల్లో తరలిస్తూ మోసానికి పాల్పడుతున్న విషయాన్ని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు కు రైతులు తెలపగా ఆనంద్ పర్యటించి అట్టి లారీ ను అడ్డుకొని అధికారులను ప్రశ్నించిన వార్తను పలు పత్రికలు కథనాలు ప్రచురించగా స్పందించిన కల్లూరు ఆర్.డి. ఓ. గురువారం వేంసూరు మండల పరిధిలోని భీమవరం, దుద్దుపూడి, వెంకటాపురం గ్రామాలలో గల సహకార, ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను కల్లూరు ఆర్.డి.ఓ.రాజేందర్ గౌడ్ తనిఖీ చేశారు. కొనుగోళ్లు జరుగుతున్న తీరును, రికార్డులను పరిశీలించారు. దళారుల నుండి ధాన్యం కొనుగోలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతన్నల నుండి పిర్యాదులు వస్తున్నాయన్నారు. ఆర్డీఓ తో పాటు తహశీల్దార్ ఏమ్.ఏ.రాజు, గిరిదావార్ మెంటం శ్రీనివాస్, ఐకేపీ ఏ . పి.ఏమ్.బొమ్మా శ్రీనివాస్, వి. ఓ.ఏ. వంట్లా కేశవకుమారి వున్నారు.

## సత్తుపల్లి ప్రైవేటు హాస్పిటల్ లో డాక్టర్ల నిర్లక్ష్యం, వైద్యం వికటించి బాలింత మృతి, పట్టించుకోని ఉన్నతాధికారులు




**సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ నవంబర్ 28.** ఖమ్మం జిల్లా వేంసూరు మండలం కల్లూరుగూడెం గ్రామానికి చెందిన స్నేహలత అనే గర్భిణికి పురిటి నొప్పులు రావటంతో బంధువులు సత్తుపల్లి లోని లలితకుమారి ప్రైవేటు హాస్పిటల్ కు తరలించారు. సిజేరియన్ చేసి డెలివరీ చేశారు. సిజేరియన్ సమయంలో ఇచ్చిన అనస్థీషియా వలన డెలివరీ అనంతరం స్నేహలత అపస్మారక స్థితిలోకి వెళ్ళటంతో ఖమ్మం హాస్పిటల్ కు తరలించారు. ఖమ్మం హాస్పిటల్ లో చికిత్స పొందుతూ బాలింత స్నేహలత మృతి చెందింది. అయితే అనస్థీషియా డోస్ ఎక్కువ ఇవ్వడం వల్లనే బాలింత చనిపోయిందని బంధువులకు తెలియటంతో మృత దేహంతో ఖమ్మం నుండి అంబులెన్స్ లో సత్తుపల్లి ప్రైవేటు హాస్పిటల్ కు వస్తుండగా దారి మధ్యలోనే కిష్టారం వద్ద ప్రైవేటు హాస్పిటల్ కు సంబంధించిన అంబులెన్స్ ను బంధువులు నాయకులు అంబులెన్స్ ఆపి సెటిల్మెంట్ కు తెర లేపారు..కిష్టారం అటవీ ప్రాంతం సమీపంలో అంబులెన్స్ లో మృతదేహన్ని ఉంచి సెటిల్మెంట్ కు దిగారు. అయితే ఆరు రోజుల బిడ్డను పక్కన ఉంచి తల్లి మృతికి సెటిల్మెంట్ చేస్తున్నారంటూ బంధువుల రోదన పలువురిని కలిచి వేశాయి...అయితే సత్తుపల్లి లో ప్రైవేటు ఆసుపత్రుల దందా షరా మామూలుగా మారింది. వైద్యం వికటించి ఎవ్వరైనా మృతి చెందితే సెకన్ల వ్యవధిలో అక్కడికి కొంతమంది సెటిల్మెంట్ నాయకులు చేరుకొని బయటికి విషయం పొక్కకుండా సెటిల్మెంట్ చేస్తూ జేబులు నింపుకుంటున్నారు..గత రెండు మూడు నెలల వ్యవధిలో సత్తుపల్లి ప్రైవేటు హాస్పిటళ్ళలో నలుగురికిపైగా వైద్యం వికటించి మృతి చెందారు. ఇటువంటి సంఘటనలు సత్తుపల్లి ప్రైవేటు డాక్టర్ల సిండికేట్ మరియు రాజకీయ నాయకులు కలిసి సెటిల్మెంట్ చేసి బాధితులకు కొంత పరిహారం ఇచ్చి మిగతావి జేబులు నింపుకుంటున్నారు.. ఇప్పటికైనా ప్రభుత్వ ఉన్నతాధికారులు ప్రైవేటు ఆస్పత్రులపై దృష్టి సారించి చర్యలు తీసుకొని ప్రజల ప్రాణాలు కాపాడాలని పలువురు కోరుతున్నారు.

## అదుపుతప్పిన బస్సు బోల్తా

**బెంగళూరు, నవంబర్ 28 :** విహార యాత్రకు వెళ్లిన స్కూల్ బస్సు అదుపు తప్పి బోల్తా కొట్టడంతో 60 మంది విద్యార్థులకు స్వల్ప గాయాలయ్యాయి. అదుపుతప్పి రోడ్డు పక్కకు దూసుకెళ్లిన బస్సు నిదానంగా ఒకవైపు ఒరిగిపోవడంతో విద్యార్థులు స్వల్ప గాయాలతో బయటపడ్డారని, లేదంటే మరింత ఘోరం జరిగేదని బాధిత విద్యార్థులు చెబుతున్నారు. కర్ణాటకలోని ఓ పాఠశాలకు చెందిన 60 మంది విద్యార్థులను ఉపాధ్యాయులు గురువారం ఉదయం హంపి, విజయపురలకు విహారయాత్రకు తీసుకెళ్లారు.

## సి.యం.రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ బిజెపి నాయకులు



**చేగుంట నవంబర్ 28,:** మెదక్ జిల్లా చేగుంట మండలం పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మెదక్ యంపి శ్రీ మాధవనేని రఘునందన్ రావు చొరవతో బాధిత కుటుంబాలకు అందజేసిన చేగుంట మండల బిజెపి నాయకులు. బాధితులు మ్యాకల నర్సింలు 84,000 రుక్మాపూర్, గంగవరం దుర్గాప్రసాద్ 48,000 చేగుంట, మురాడి స్వామి 60,000 చేగుంట, దుంపలపల్లి బాలు 49,500 బోనాల కొండాపూర్, బ్యాగరి శంకర్ 33,000 బోనాల, కావేటి అనాజీపూర్ సిద్దయ్య 34,500 మక్కరాజ్పేట, అరిగే సత్తయ్య 19,500 పెద్దశివునూర్, వీరపట్నం శివయ్య 13,000 గొల్లపల్లి, వీరికి ఈ రోజు చెక్కుల అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు చింతల భూపాల్, రాష్ట్ర బిజెపి పార్టీ ఓబీసీ కార్యవర్గ సభ్యుడు కర్ణం గణేష్ రవికుమార్, మండల ఉపాధ్యక్షుడు సాయిబాబా, మండల బీజేఎట్కయం అధ్యక్షుడు ర్యాపాకుల శేఖర్ గౌడ్, విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు కాశి భూపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చేసే పనిలో నిబద్దత, క్రమశిక్షణ అవసరం.......

**-శ్రీసిటీలో సాహితీ వేత్త కిరణ్ప్రభ స్ఫూర్తిదాయక ప్రసంగం**







**మనప్రజాప్రతినిధి//తిరుపతి జిల్లా.** ప్రతిఫలం ఆశించకుండా నిబద్ధత, క్రమశిక్షణతో పనిచేస్తే, మంచి ఫలితాలు వెదుక్కుంటూ వస్తాయని ప్రఖ్యాత 'టాక్ షో' ప్రయోక్త, సాహితీ వేత్త కిరణ్ప్రభ పేర్కొన్నారు. శ్రీసిటీ ఆధ్యాత్మిక, సాహిత్య వేదిక శ్రీవాణి ఆధ్వర్యంలో గురువారం శ్రీసిటీలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఆయన తన సతీమణి కాంతికిరణ్ తో కలసి పాల్గొన్నారు. వారికి శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి ఘనస్వాగతం పలికి సత్కరించారు. కార్యక్రమంలో ప్రేక్షకులను ఉద్దేశించి కిరణ్ప్రభ మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు సాహిత్యాభిమానులతో తన అద్భుత ప్రయాణాన్ని, అనుభవాలను పంచుకున్నారు. తన తొలినాళ్లను గుర్తు చేసుకుంటూ, తెలుగు సాహిత్యం సంస్కృతిపై తనకున్న మక్కువే తన జీవితాన్ని తీవ్రంగా ప్రభావితం చేసిందన్నారు. విద్యార్థి రోజుల్లో, తాను చేతితో రాసిన తెలుగు పత్రికను ప్రచురించడం, ఈ గొప్ప ప్రయత్నానికి పునాదిగా నిలిచిందన్నారు. నేడు తన భార్యతో కలిసి సగర్వంగా ప్రపంచవ్యాప్త సాహిత్యాభిమానుల అభిమానాన్ని చూరగొన్న కౌముది ఆన్లైన్ తెలుగు మాసపత్రికను నడుపుతున్నామని తెలిపారు. ప్రముఖ వ్యక్తుల జీవిత చరిత్రలు, యువ తరాలకు స్ఫూర్తినిచ్చేలా వారి ఆదర్శవంతమైన జీవిత విశేషాలను 'టాక్ షో' ల ద్వారా తాను ప్రధానంగా వివరిస్తున్నట్లు చెప్పారు. ప్రపంచవ్యాప్త ప్రేక్షకులతో ముడిపడిన టాక్ షో ల వెనుక విస్తృతమైన పరిశోధన, సాధన, ఒక్కో ఎపిసోడ్ కు 25 గంటల శ్రమ దాగి ఉందన్నారు. సాహిత్యం, సినిమా, సామాజిక సమస్యల వంటి అంశాలపై తన ప్రదర్శనలు ఉంటాయన్నారు. అమెరికాలోని ఓ ప్రముఖ సాఫ్ట్ వేర్ కంపెనీలో సీనియర్ సైంటిస్ట్గా ఉద్యోగం చేస్తూనే, సాహిత్యం మరియు సంస్కృతి పట్ల తనకున్న అభిరుచిని ఎలా సంతృప్తి పరుచుకున్నాడో కిరణ్ ప్రభ వివరించారు. తన ఖాళీ సమయాన్ని ఎలా నిబద్ధతతో సద్వినియోగం చేస్తున్నారో తెలియచేశారు. ప్రవాస భారతీయుల సాంస్కృతిక రాయబారిగా పిలువబడే కిరణ్ప్రభ ఇప్పటివరకు దాదాపు 700 మంది ప్రముఖ వ్యక్తుల జీవితాలను వివరిస్తూ 1350 రేడియో టాక్ షోలను నిర్వహించారు. ఖచ్చితమైన పరిశోధన, అంతర్దృష్టి కథనాలకు ఆయన ప్రసిద్ధి చెందాడు. శ్రీసిటీ పీఆర్వో పల్లేటి బాలాజీ కార్యక్రమ సమన్వయకర్తగా వ్యవహరించారు. నెల్లూరు, చెన్నై, సూళ్లూరుపేటకు చెందిన సాహితీప్రియులు, ఉద్యోగులు హాజరై, కిరణ్ప్రభ, కాంతి కిరణ్ల బహుముఖ ప్రజ్ఞను మెచ్చుకుని కార్యక్రమాన్ని ఆస్వాదించారు. ఈ సందర్భంగా ప్రేక్షకులు అడిగిన పలు సందేహాలను కిరణ్ ప్రభ నివృత్తి చేశారు.

## స్వర్గీయ రామ్మూర్తి నాయుడు కర్మ క్రియల పాల్గొన్న ఏపీ సీఎం పలువురు ఎమ్మెల్యేలు.......




**మనప్రజాప్రతినిధి//తిరుపతి జిల్లా..** చంద్రగిరి / నారావారి పల్లిగురువారం ఉదయం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సోదరుడు చంద్రగిరి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ నారా రామ్మూర్తి నాయుడు కర్మక్రియలో పాల్గొని వారి చిత్ర పటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి



ఘటిస్తున్న రాష్ట్ర మంత్రులు వ్యవసాయ, రెవిన్యూ శాఖ కె.అచ్చమనాయుడు, అనగాని సత్యప్రసాద్, శాసనసభ్యులు పలమనేరు, పీలేరు, పూతలపట్టు, చంద్రగిరి, సత్యవేడు, పొన్నూరు దూళిపాళ్ళ నరేంద్ర, పులిపర్తి నాని, ఎన్ అమరనాథ్ రెడ్డి, ఎన్. కిషోర్ కుమార్ రెడ్డి, మురళీమోహన్, ఆదిమూలం చిత్తూరు మాజీ ఎం ఎల్ సి దొరబాబు కడప జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు రెడ్డి మరియు కూటమి ప్రభుత్వ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


# ఏపీ కలెక్టర్ల సదస్సు వాయిదా.. డిసెంబర్ 4న మంత్రివర్గ సమావేశం



**అమరావతి :** డిసెంబర్ 3,4 తేదీల్లో జరగాల్సిన ఏపీ కలెక్టర్ల సదస్సు వాయిదా పడింది. గురువారం సాయంత్రం ఈ మేరకు ప్రభుత్వం ఒక ప్రకటనను విడుదల చేసింది. డిసెంబర్ 4న మంత్రి వర్గ సమావేశం నిర్వహిస్తున్న దృష్ట్యా వాయిదా నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. 4న ఉదయం 11 గంటలకు ఏపీ సచివాలయం మొదటి బ్లాక్‌లో జరిగే సమావేశానికి ముఖ్యమంత్రిచంద్రబాబు అధ్యక్షతన జరుగుతుందని స్పష్టం చేశారు. మంత్రి వర్గ భేటీ సందర్భంగా కేబినెట్‌లో చర్చించే ప్రతిపాదనలు 2వ తేదీలోగా పంపాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వివిధ శాఖలను ఆదేశించారు. కాగా కలెక్టర్ల సదస్సు 9,10వ తేదీల్లో నిర్వహించే అవకాశమున్నట్లు పేర్కొన్నారు.


# జమ్ముకశ్మీర్‌లో భూకంపం.. భయాందోళన చెందిన జనం

**శ్రీనగర్:** జమ్ముకశ్మీర్‌లో భూకంపం సంభవించింది. దీంతో ప్రజలు భయాందోళన చెందారు. తమ ఇళ్ల నుంచి బయటకు పరుగులుతీశారు. గురువారం సాయంత్రం 4.19 గంటలకు భూకంపం సంభవించిందని నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజీ (ఎన్‌సీఎస్) తెలిపింది. రిక్టర్ స్కేల్‌పై 5.8 తీవ్రత నమోదైనట్లు పేర్కొంది. ఆఫ్ఘనిస్థాన్, తజికిస్థాన్ సరిహద్దు ప్రాంతంలో భూకంప కేంద్రం ఉన్నట్లు వెల్లడించింది. భూమి లోపల 209 కిలోమీటర్ల దూరంలో భూకంపం సంభవించినట్లు వివరించింది. కాగా, భూకంపం వల్ల జమ్ముకశ్మీర్‌లోని లోయ ప్రాంతంలో భూ ప్రకంపనలు కనిపించాయి. భూమి కంపించడంతో ప్రజలు భయాందోళన చెందారు. తమ ఇళ్ల నుంచి బయటకు పరుగులుతీశారు. ఇప్పటి వరకు ఎక్కడా ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరుగలేదని అధికారులు తెలిపారు. జమ్ముకశ్మీర్‌లోని లోయ ప్రాంతంలో గతంలో కూడా భూకంపాలు సంభవించాయి. భారీగా విధ్వంసం సృష్టించాయి.



# 90 మిస్సైళ్లు, 100 డ్రోన్లతో అటాక్ చేశాం: పుతిన్

**మాస్కో:** ఉక్రెయిన్‌పై బుధవారం రాత్రి రష్యా అటాక్ చేసింది. సుమారు 90 క్షిపణులు, 100 డ్రోన్లతో .. గత రాత్రి ఉక్రెయిన్‌పై దాడి చేశామని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తెలిపారు. బ్రిటన్, అమెరికా ఆయుధాలతో ఉక్రెయిన్ దాడి చేసిన నేపథ్యంలో.. తాము ప్రతిదాడికి దిగినట్లు పుతిన్ వెల్లడించారు. ఉక్రెయిన్‌లో టార్గెట్లను సెలెక్ట్ చేసుకుని దాడి చేస్తున్నట్లు చెప్పారు. అయితే ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ కూడా ఈ విషయాన్ని అంగీకరించారు. క్షిపణులు, డ్రోన్లతో రష్యా దాడి చేసినట్లు ఆయన ఒప్పుకున్నారు. లుటస్కీ, వోలిన్ పట్టణాలపై భీకర దాడి జరిగింది. ధ్వంసమైన ప్రదేశల్లో ఫైర్‌ఫైటర్లు సహాయక చర్యలు చేపడుతున్నారు. ఎనర్జీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను టార్గెట్ చేయడం వల్ల వోలిన్ ప్రాంతంలో సుమారు రెండు లక్షల మంది విద్యుత్తు సరఫరాకు దూరం అయ్యారు. కొత్తగా డెవలప్ చేసిన ఓరెష్నిక్ బాలిస్టిక్ క్షిపణితో ఉక్రెయిన్‌పై దాడి చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు కూడా పుతిన్ స్పష్టం చేశారు. ప్రస్తుతం భారీ సంఖ్యలో ఆ క్షిపణులను రష్యా తయారు చేస్తున్నది. అణు సామర్థ్యం కలిగిన ఆ క్షిపణి.. ధ్వని కన్నా 10 రెట్ల అధిక వేగంతో ప్రయాణించగలదు.




# వాయుగుండం ఎఫెక్ట్.. తిరుపతి,నెల్లూరు జిల్లాలకు రెడ్ అలర్ట్

**అమరావతి :** బంగాళాఖాతంలో ఏర్పడ్డ తీవ్ర వాయుగుండం ప్రభావంతో రాగల 24 గంటల్లో ఏపీలోని పలు జిల్లాలో అతిభారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ హెచ్చరించింది. ముఖ్యంగా నెల్లూరు తిరుపతి జిల్లాలకు రెడ్ అలర్ట్ ప్రకాశం, వైఎస్‌ఆర్ కడప, సత్యసాయి జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది .అన్నమయ్య, చిత్తూరు జిల్లాలో కొన్ని చోట్ల భారీ నుంచి అతి భారీ వర్షాలు పడుతాయని తెలిపింది. దక్షిణ కోస్తా తీరం వెంబడి 45 నుంచి 55 వరకు గరిష్టంగా 65 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని తెలిపింది. కోస్తా తీరంలో మత్స్యకారులు చేపల వేటకు వెళ్లరాదని హెచ్చరికలు జారీ చేసింది. ఏపీలో ఉన్న అన్ని పోర్టులలో ఒకటవ నంబర్ ప్రమాద హెచ్చరికలు జారీ చేశామని విశాఖలోని తుఫాను హెచ్చరికల కేంద్రం స్పష్టం చేసింది.



# జారండ్ సీఎంగా హేమంత్ సోరెన్ ప్రమాణం



**హైదరాబాద్ :** జారండ్ రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. ఆ రాష్ట్ర 14వ ముఖ్యమంత్రిగా జేఎంఎం చీఫ్ హేమంత్ సోరేన్ గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. ఆయన చేత గవర్నర్ సంతోష్ కుమార్ గంగ్వార్ ప్రమాణం చేయించారు. ముఖ్యమంత్రిగా హేమంత్ ప్రమాణ స్వీకారం చేయడం ఇది నాలు గోసారి. రాంచీ జరిగిన ఈ కార్యక్రమానికి హేమంత్ సోరెన్ భార్య, పిల్లలు, తల్లిదండ్రులు షిబు సోరెన్, రూపి సోరెన్, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, పశ్చిమ బెంగాల్ సీఎం మమత బెనర్జీ, తమిళనాడు డిప్యూటీ సీఎం ఉదయనిధి స్టాలిన్, కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్, సమాజ్‌వాదీ పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్, ఆర్జేడీ నేత తేజశ్వి యాదవ్, పంజాబ్ సీఎం భగవంత్ మాన్, ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్, ఆయన భార్య సునితా కేజ్రీవాల్, ఎంపీ రాఘవ్ చద్దా తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన హేమంత్ సోరెన్‌కు శుభాకాంక్షలు తెలిపారు. కాగా, ఇటీవలే జరిగిన ఆ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం 81 నియోజకవర్గాలకు గానూ జేఎంఎం కూటమికి 56 స్థానాలు, ఎన్డీయే కూటమికి 24 స్థానాలు లభించిన సంగతి తెలిసిందే.

# ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాపై చలి పంజా, కనిష్ట స్థాయికి పడిపోయిన ఉష్ణోగ్రతలు

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాను చలి వణికిస్తోంది. రాత్రి శీతల గాలులు వీస్తుండగా వేకువజామున పొగమంచు కమ్మేస్తోంది. దీంతో జనం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా వృద్ధులు, చిన్నారులు గజగజ వణికిపోతున్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ఈ ప్రభావం మరింత అధికం. సాయంత్రం ఆరు దాటిందంటే జనం ఇళ్ల నుంచి బయటకు రాలేని పరిస్థితి. ఆయా ప్రాంతాల్లో ఉపశమనం కోసం జనం చలిమంటలు కాగుతున్నారు. సాయంత్రం ఐదు గంటల తరువాత చలి తీవ్రత అధికమవుతోంది. ప్రజలు స్వెట్టర్లు, చలిమంటలతో చలికి విముక్తి పొందుతున్నారు. జిల్లాలో గత రెండురోజులు గా బజార్ హత్నూర్ మండలం లో 10.1 డిగ్రీల సెల్సియస్ కనిష్ట ఉష్ణోగ్రత నమోదైంది, కొమురం భీం జిల్లా సిర్పూర్‌లో 8.3 డిగ్రీలు, ఆదిలాబాద్ జిల్లా బేలాలో 9.9 డిగ్రీలు, నిర్మల్ జిల్లా కుబీర్‌లో 10.9 డిగ్రీలు, మంచిర్యాల జిల్లా ర్యాలీలో 11.2 డిగ్రీలు నమోదయ్యాయి. ఉదయం కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని గిన్నెధారిలో 12.1, కెరమెరి 12.6, ధనొర 12.6, ఆసిఫాబాద్ 12.9, తిర్యాణి లో 13.3 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.



ఉదయం, పగలు అనే తేడా లేకుండా చలి ప్రజలను బాధిస్తోంది. సింగిల్ డిజిట్ లో కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవడంతో చలితో ప్రజలు గజగజ వణికిపోతున్నారు. చలి తీవ్రతతో ప్రజలు రోజువారీ పనుల్లో ఇబ్బందులు పడుతున్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో చలిమంటలు సాధారణంగా కనిపిస్తున్నాయి. వృద్ధులు, పిల్లలు చలికి ఎక్కువగా ప్రభావితమవుతున్నారు. జిల్లా వాసులు ఈ పరిస్థితులను తట్టుకోవడానికి తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు చెబుతున్నారు. మరోవైపు పొగమంచు కారణంగా రహదారులపై వాహనదారులకు తిప్పలు తప్పడం లేదు. ఇటీవల ఆదిలాబాద్ జిల్లాలో నారింజ పండ్ల వాహనం బోల్తా పడింది. తాజాగా, సీతగొంది సమీపంలోనూ ఓ రోడ్డు ప్రమాదం జరిగింది. మరోవైపు, పొగమంచు కారణంగా శనగ, పత్తిపంటలు తీవ్రంగా దెబ్బతింటున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చలి నుంచి రక్షణ పొందేందుకు స్వెట్టర్లు, చలిమంటలను ఆశ్రయిస్తున్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఉదయాన్నే ఎక్కడ చూసినా చలిమంటలే దర్శనమిస్తున్నాయి. గతేడాదితో పోలిస్తే ఈసారి చలి తీవ్రత పెరిగిందని.. ఉదయం వాకింగ్ సమయం కూడా ఆలస్యంగానే ప్రారంభమవుతుందని పలువురు చెబుతున్నారు. ఓ వైపు చలి, మరోవైపు పొగమంచుతో ఉదయం పూట బయటకు రావాలంటేనే ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా అడవులు అత్యధికంగా ఉన్నాయి. దీంతో అటవీ, ఏజెన్సీ ప్రాంతాల్లో అత్యధికంగా చలి తీవ్రత పెరిగింది. ఉదయం పూట పొగమంచు దట్టంగా అలుము కుంటోంది.

# అయ్యప్ప మాల ధరించిన ఆర్టీసీ డ్రైవర్‌కు.. డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు!



ఆర్టీసీ ఉద్యోగులు వివాదాల్లో చిక్కుకున్నారు. అయ్యప్ప మాల ధరించిన డ్రైవర్‌కు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు చేశారు. దీనికి సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఈ ఘటనపై అయ్యప్ప భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆర్టీసీ డిపోల ఎదుట ఆందోళనలు చేస్తున్నారు. అయ్యప్ప మాల ధరించిన ఆర్టీసీ డ్రైవర్‌కు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులుమహబూబాబాద్ జిల్లా తొర్రూరు ఆర్టీసీ డిపో అధికారులు చిక్కుల్లో చిక్కుకున్నారు. తమ విధుల్లో భాగంగా.. అయ్యప్ప మాల ధరించిన డ్రైవర్‌కు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు చేశారు. ఈ ఇష్యూపై ఇప్పుడు టాక్ ఆఫ్ ది తెలంగాణగా మారింది. ఈ ఘటనపై అయ్యప్ప భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మాలలో ఉన్నవారికి డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు ఏంటని ప్రశ్నిస్తున్నారు. డ్రైవర్ నాగరాజు మహబూబాబాద్ జిల్లా తొర్రూరు ఆర్టీసీ డిపోలో డ్రైవర్‌గా పని చేస్తున్నారు. నాగరాజు ఇటీవల అయ్యప్ప మాల ధరించారు. రోజు మాదిరిగానే నాగరాజు డ్యూటీకి వెళ్లారు. మాలలో ఉన్న నాగరాజుకు కూడా ఆర్టీసీ అధికారులు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ చేశారు. తాను అయ్యప్ప మాల ధరించానని.. డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ చేయొవద్దని డ్రైవర్ నాగరాజు విజ్ఞప్తి చేశారని, ఎంత చెప్పినా వినకుండా ఆర్టీసీ అధికారులు టెస్ట్ చేశారని తెలుస్తోంది. అయ్యప్ప మాల ధరించిన ఆర్టీసీ డ్రైవర్‌కు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు చేయడంపై.. అయ్యప్ప స్వామి భక్తి మండలి ఆగ్రహం వ్యక్తం చేసింది. అయ్యప్ప స్వామి భక్తి మండలి ఆధ్వర్యంలో ఆర్టీసీ డిపో ముందు ధర్నా చేశారు. అయితే.. ఇష్యూ సీరియస్ కావడంతో.. ఆర్టీసీ అధికారులు దిగొచ్చారు. డిపో మేనేజర్ చివరికి క్షమాపణలు చెప్పారు. కేవలం తొర్రూరులోనే కాదు.. రాష్ట్రంలోని పలు డిపోల ఎదుట అయ్యప్ప భక్తులు ఆందోళనలు చేశారు. 41 రోజులపాటు..అయ్యప్ప స్వామి దీక్షను మణిమాలతో ప్రారంభిస్తారు. ఈ దీక్షను 41 రోజుల పాటు కొనసాగిస్తారు. అయ్యప్ప దీక్షలో ఉండే వారు రుద్రాక్ష, తులసి, చందనం, స్ఫటికం, పగడాలు, తామర పూసల మాలల ధరిస్తారు. ఇవి శారీరక, మానసిక ఆరోగ్యాన్నిస్తాయి. శబరిమలలోని 18 మెట్లను ఎక్కి మణికంఠ స్వామి వారిని దర్శించుకోవడం ఈ దీక్ష ముగుస్తుంది. ఈ కాలంలో ఎలాంటి హంగు, ఆర్భాటాలు, లేకుండా సామాన్య జీవన గడపడం అలవాటు అవుతుంది. కార్తీక మాసంలో..హిందూ ఆచారాల ప్రకారం, సాధారణంగా కార్తీక మాసం నుంచి మకర సంక్రాంతి మధ్యలో 41 రోజుల పాటు అయ్యప్ప మాలను ధరిస్తారు. అయితే తల్లిదండ్రులలో ఎవరు మరణించినా వారు కనీసం సంవత్సరం పాటు మాలను వేసుకోకూడదు. అలాగే భార్య మరణించిన తర్వాత ఆరు నెలల వరకు అయ్యప్ప దీక్షకు దూరంగా ఉండాలి. నల్లటి దుస్తులతో..అయ్యప్ప దీక్షలో ఉండేవారంతా నల్లని దుస్తులను ధరిస్తారు. ఆ రంగు బట్టలను ధరించి నిత్యం పూజల్లో పాల్గొనే వారిపై శని ప్రభావం ఉండదని చాలా మంది విశ్వసిస్తారు. చలికాలంలోనే అయ్యప్పమాలను ధరిస్తారు. ఈ సమయంలో నల్లని దుస్తులు శరీరానికి వెచ్చదనాన్ని ఇస్తాయి.

# మీరు ప్రయాణిస్తున్న రైలు ఆలస్యంగా నడుస్తుందా.. ఇలా నష్టపరిహారం పొందండి.. 9 ముఖ్యమైన అంశాలు

**హైదరాబాద్ :** రైలు ప్రయాణం కొన్నిసార్లు విసుగు పుట్టిస్తుంది. దానికి కారణం ఆలస్యంగా నడవటం. అవును.. ఈ సమస్య చాలామంది నిత్యం ఎదుర్కొంటారు. రైళ్ల ఆలస్యం కారణంగా ఎంతోమంది నష్టపోతున్నారు. అయితే.. ట్రైన్ లేట్ కారణంగా నష్టపోయిన వారు ఇలా చేస్తే తగిన పరిహారం పొందొచ్చు. భారతీయ రైల్వేభారతీయ రైల్వే ఎదుర్కొంటున్న అతిపెద్ద సమస్య ట్రైన్ లేట్ రన్నింగ్. రైళ్లు ఆలస్యంగా నడవటానికి కారణాలు ఏమైనా.. ఎంతోమంది నష్టపోతున్నారు. విద్యార్థులు, వ్యాపారులు, ఉద్యోగులు.. ఇలా అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్న సంఘటనలు ఉన్నాయి. వాటికి చెక్ పెట్టాలని రైల్వే శాఖ ప్రయత్నిస్తున్నా.. పూర్తి స్థాయిలో సాధ్యం కావడం లేదు.

రైళ్లు ఆలస్యంగా నడవటం కారణంగా నష్టపోయిన వారికి పరిహారం వస్తుంది. ఈ విషయం చాలామందికి తెలియక గమ్మున ఉంటారు. ప్రయాణికులు వినియోగదారుల హక్కుల ఫోరంను ఆశ్రయించి.. తగిన కారణం చూపి రైల్వే శాఖ నుంచి నష్టపరిహారం పొందొచ్చు. దీనికి సంబంధించిన 9 ముఖ్యమైన విషయాలు ఇలా ఉన్నాయి. 1. ప్రయాణికులు రిజర్వుడు బోగీలో టికెట్ రిజర్వేషన్ చేసుకొని ప్రయాణిస్తూ ఉండాలి. జనరల్ టికెట్‌తో ప్రయాణించేవారికి ఈ అవకాశం లేదు. 2.రైలు మూడు గంటల కంటే ఎక్కువ ఆలస్యంగా నడిస్తేనే.. ప్రయాణికులు కేసు వేయడానికి అవకాశం ఉంది. 3.రైలు ఆలస్యానికి కారణాలను ప్రయాణికుడికి ముందుగా లేదా అదే సమయంలో రైల్వే శాఖ తెలియజేస్తే.. ఎలాంటి క్లెయిమ్ చేయడానికి ఛాన్స్ ఉండదు. 4.వాతావరణంలో మార్పుల కారణంగా రైలు వేగం తగ్గి, ప్రయాణం ఆలస్యమవుతుంది. అప్పుడు ప్రయాణికుడి సెల్‌ఫోన్‌కు మెసేజ్ వస్తుంది. 5.ఇలాంటి సమయంలో ప్రయాణికుడు వినియోగదారుల హక్కుల ఫోరంను ఆశ్రయించినా ఫలితం ఉండదు. 6.కారణం చెప్పకుంటే న్యాయవాది ద్వారా గానీ.. నేరుగా గానీ ఫోరంలో కేసు ఫైల్ చేయవచ్చు. 7.కేసు ఫైల్ చేసేటప్పుడు రైలు టికెట్‌ను సాక్ష్యంగా సమర్పించాలి. 8.రైలు ప్రమాదాలు, తుపాన్లు, ఇతర కారణాలతో రైలు ఆలస్యమైతే ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసి, టికెట్ డబ్బు తిరిగి చెల్లిస్తారు. అలా చెల్లించకున్నా ఫోరంను ఆశ్రయించవచ్చు. 9.ఇటీవల ఓ ప్రయాణికుడు రిజర్వేషన్ బోగీలో ఢిల్లీ వెళ్తున్నారు. రైలు ఆలస్యం అయ్యింది. దీంతో ఆతను నష్టపోయారు. ఆ ప్రయాణికుడు వినియోగదారుల హక్కుల ఫోరాన్ని ఆశ్రయించారు. కేసు గెలిచాడు.



# శబరిమలకు ప్రత్యేక రైళ్లు.. అయ్యప్ప భక్తులు ఏమంటున్నారు?



**హైదరాబాద్ :** తెలుగు రాష్ట్రాల నుంచి శబరిమలకు లక్షలాదిమంది అయ్యప్ప భక్తులు వెళ్తుంటారు. వారిలో ఎక్కువమంది రైళ్లలో ప్రయాణిస్తారు. అయ్యప్ప భక్తుల రద్దీకి తగ్గట్టు రైల్వే శాఖ కూడా ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేస్తోంది. ఈ ప్రత్యేక రైళ్ల గురించి అయ్యప్ప భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. శబరిమలకు జీవితంలో ఒక్కసారైనా వెళ్లాలని చాలామంది అనుకుంటారు. అనేకమంది భక్తులు చాలాసార్లు అయ్యప్ప దర్శనం కోసం శబరి మల వెళ్తారు. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల నుంచి శబరిమల వెళ్లే భక్తుల సంఖ్య లక్షల్లో ఉంటుంది. వీరిలో ఎక్కువమంది ట్రైన్లలో ప్రయాణించడానికి ప్రాధాన్యత ఇస్తారు. గతంలో కంటే ఎక్కువమంది శబరిమల వెళ్తుండటంతో.. రైల్వే శాఖ ప్రత్యేక రైళ్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ స్పెషల్ ట్రైన్స్‌పై అయ్యప్ప భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. 'గతంలో కేవలం డిసెంబర్, జనవరి నెలలో ప్రత్యేక రైళ్లు అందుబాటులో ఉండేవి. అవికూడ పరిమిత సంఖ్యలో ఉండేవి. కొన్ని స్టేషన్ల నుంచి మాత్రమే నడిపేవారు. కానీ.. ఇప్పుడు చాలా స్పెషల్ ట్రైన్స్ నడుపుతున్నారు. రైళ్లు కూడా శుభ్రంగా ఉంటున్నాయి. గతంతో పోలిస్తే ఇప్పుడు సౌకర్యవంతంగా ప్రయాణిస్తున్నాము. సౌత్ సెంట్రల్ రైల్వేకు కృతజ్ఞతలు' అని ఏపీకి చెందిన అయ్యప్ప భక్తులు చెబుతున్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ నుంచి శబరిమలకు వెళ్లే భక్తుల కోసం దక్షిణ మధ్య రైల్వే ప్రత్యేక సర్వీసులు నడుపుతోంది. తెలుగు రాష్ట్రాల నుంచి మొత్తం 62 సర్వీసులను శబరిమలకు నడుపున్నట్లు సౌత్ సెంట్రల్ రైల్వే ప్రకటించింది. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని హైదరాబాద్, కాచిగూడ, విశాఖపట్నం, శ్రీకాకుళం రోడ్ నుంచి కొల్లం, కొట్టాయంలకు స్పెషల్ ట్రైన్స్ నడుపుతున్నట్లు వెల్లడించింది. శబరిమల యాత్రికుల అదనపు రద్దీని క్లియర్ చేయడానికి దక్షిణ మధ్య రైల్వే 18 శబరిమల ప్రత్యేక ప్రకటించింది.